క్లుప్తంగా

సెలవులో ఎంహెచ్‌వో

ఇన్‌చార్జిగా ఎవరికీ ఇవ్వకుండానే..!

నిజామాబాద్‌లో నాగారం : నగర మున్సిపల్ కార్పొరేషన్‌లోని శానిటేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎంహెచ్‌వో సాజిద్ అలీ ఈనెల 10 నుంచి నెలరోజుల పాటు సెలవులో వెళ్లారు. అయితే ఇన్‌చార్జి బాధ్యతలు ఎవరికీ ఇవ్వకుండానే ఆయన సెలవుల్లో వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. శానిటేషన్ విభాగానికి అధికారి లేకపోవడంతో మరింత అస్తవ్యస్తంగా మారనుంది. అయితే ఆయన సెలవు కోసం కమిషనర్‌కు దరఖాస్తు పెట్టగా ఇంకా అనుమతి ఇవ్వలేదని సమాచారం.

గుండెపోటుతో ఉద్యోగి మృతి

నిజామాబాద్‌లో నాగారం :మున్సిపల్ కార్పొరేషన్‌లో సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న ప్రభాకర్ గురువారం గుండెపోటుతో మృతిచెందారు. ఇదివరకే ఆయన పదవీవిరమణ చేయాల్సి ఉండగా ప్రభుత్వం వయస్సు సడలింపు ఇవ్వడంతో ఆయన ఉద్యోగిగా కొనసాగుతున్నారు. అనారోగ్యం కారణంగా ఆయన గురువారం ఓ ఆస్పత్రిలో మృతిచెందాడు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలకు గురువారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ అందజేశారు. సొసైటీ చైర్మన్ తారాచంద్‌నాయక్, సర్పంచ్‌లు పాపాయి తిరుపతి, తేలు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను జెడ్పీటీసీ మాలావత్ మాన్‌సింగ్ నాయక్ పంపిణీ చేశారు. సర్పంచ్ రమేష్, సర్వ, తదితరులు పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సర్పంచ్ గోర్త పద్మ పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ గోర్త రాజేందర్, బీఆర్‌ఎస్ నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను చెల్లించాలి

నిజామాబాద్‌అర్బన్: ఉపాధ్యాయుల సమస్యలు, పెండింగ్ బిల్లులను పరిష్కరించాలని తపస్(తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం) సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ అధికారికి వినతిపత్రం అందజేశారు. సంఘ సభ్యులు కృష్ణవేణి, బద్రీనాథ్, రామకష్టారెడ్డి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వామపక్షాల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి



ఖలీల్‌వాడి: హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో 9న నిర్వహించనున్న వామపక్షాల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు.నాయకులు ఓమయ్య, పెద్ది వెంకట్ రాములు,హనుమండ్లు, గోవర్ధన్, అనిల్,ప్రసాద్,భానుచందర్ పాల్గొన్నారు.

బీసీలను అణిచివేస్తున్న సీఎం కేసీఆర్



ఖలీల్‌వాడి: సీఎం కేసీఆర్ బీసీలను అణిచివేస్తున్నారని బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి యెండల లక్ష్మీనారయణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నగరంలోని గాయత్రీనగర్‌లో గురువారం వారు 'వాడవాడకు ఓబీసీ ఇంటింటికి బీజేపీ కార్యక్రమం' నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ ఉద్యమంలో బీసీలు పోరాటం చేశారన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్‌కు అవకాశం కల్పించాలన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, కార్పొరేటర్ న్యాలం రాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కిషోర్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి



తెయూలో పూజలు నిర్వహిస్తున్న సిబ్బంది



డిచ్‌పల్లి ఏడో బెటాలియన్‌లో..



సిరికొండ మండల కేంద్రంలో..



నిజామాబాద్ నగరంలో..



నగరంలో నిర్వహించిన హనుమాన్ విజయయాత్రలో పాల్గొన్న హిందూసంఘాల నేతలు, యువకులు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో గురువారం హనుమాన్ జయంతిని హిందువులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో గల హనుమాన్ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పలు ఆలయాల్లో ఆలయ కమిటీలు, దాతల సహకారంతో భక్తులకు అన్నదానాలు ఏర్పాటు చేశారు. డిచ్‌పల్లి మండలం రాంపూర్ హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ యూనివర్సిటీ వరణలోని హనుమాన్ ఆలయం వద్ద వీసీ ప్రొఫెసర్ రవీందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిచ్‌పల్లి ఏడో బెటాలియన్ శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి వారి ఆలయం ఆవరణలో గల 41 అడుగుల ఎత్తైన ఆంజనేయ విగ్రహం వద్ద బెటాలియన్ కమాండెంట్ దంపతులు ఎన్‌వీ సత్యశ్రీనివాస్‌రావు, పర్వతవర్ధిని పూజలు నిర్వహించారు. అలాగే నగరంలోని హనుమాన్ ఆలయాల్లో రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా, జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వీరహనుమాన్ విజయయాత్ర..

హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో వీర హనుమాన్ విజయయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా హిందూ సంఘాల నాయకులు, యువకులు కాషాయ జెండాలను చేతబట్టి, ప్రత్యేక వాహనాల్లో హనుమాన్ ప్రతిమలను ఏర్పాటు చేసి, ర్యాలీలు నిర్వహించారు. ఆయా మండలాల్లో జరిగిన శోభాయాత్రకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. యాత్రలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా తగిన జాగ్రత్తలు చేపట్టారు.



సారంగాపూర్ ఆలయంలో క్యూ కట్టిన భక్తులు



సారంగాపూర్ ఆలయంలో స్వామివారి మూలవిరాట్



నీరుగొండ ఆలయంలో..



మల్లారం గ్రామంలో..



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు



రాంపూర్‌లో అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్న భక్తులు..



పడకల్ గ్రామంలో..



నగరంలోని న్యూహౌసింగ్‌బోర్డు కాలనీలో..



సారంగాపూర్ హనుమాన్ ఆలయంలో..



నగరంలో ర్యాలీలో కాషాయజెండాతో ధన్‌పాల్



నగరంలో పూజలు నిర్వహిస్తున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



పూజలు నిర్వహిస్తున్న జెడ్పీచైర్మన్ విఠల్‌రావు



భక్తులకు అల్పాహారం అందజేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా



నీరుగొండ ఆలయం వద్ద భక్తుల సందడి



డిచ్‌పల్లిలో శోభాయాత్ర నిర్వహిస్తున్న యువకులు

అన్ని వర్గాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

ఇందల్వాయి: అన్ని వర్గాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. నగరంలోని తన నివాసంలో గురువారం ఎమ్మెల్యే గన్నారం గ్రామంలోని 12 కుల సంఘాలకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధుల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. అనంతరం పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. జెడ్పీటీసీ జగన్, డీసీఎంఎస్ చైర్మన్ మోహన్, ఎంపీపీ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రొసీడింగ్ కాపీలను అందిస్తున్న రూరల్ ఎమ్మెల్యే

అలరించిన కుస్తీపోటీలు



ఖలీల్‌వాడి: నిజామాబాద్ శివారులోని బోర్గం(పి) గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా మల్లయోధులు హోరాహోరీగా పోటీల్లో తలపడ్డారు. విజేతకు వెండి కడెంను నిర్వాహకులు అందజేశారు.

వీడీసీలను రద్దు చేయాలి

ఖలీల్‌వాడి: గ్రామాల్లోని గ్రామాభివృద్ధి కమిటీ(వీడీసీ)లను రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఆయన కలెక్టర్ రాజీవ్‌గాంధీహనుమంతుకు వినతి పత్రం అందజేశారు. వేల్పూర్ మండలంలోని రామన్నపేటకు చెందిన 300ముదిరాజ్ కుటుంబాలను గ్రామ బహిష్కరణ చేయడాన్ని ఖండిస్తున్నమన్నారు. గ్రామాల్లో వీడీసీలు చట్టవ్యతిరేకంగా తయారై నియంత పాలన కొనసాగిస్తున్నారు. వీడీసీలను రద్దు చేయాలని రామన్నపేటకు చెందిన 300 కుటుంబాలకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

డిచ్‌పల్లి/సిరికొండ/ధర్పల్లి/ఖలీల్‌వాడి: నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో గురువారం భారతీయ జనత పార్టీ (బీజేపీ) ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో బీజేపీ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయకీయ పార్టీగా అవతరించిందని అన్నారు. అలాగే ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారత దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. బీజేపీ ఎదుగుదలను ఓర్వలేక రాష్ట్ర ప్రభుత్వం పార్టీ నాయకులను అక్రమ అరెస్టులు చేస్తుందన్నారు. పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.



నగరంలో బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు



డిచ్‌పల్లి మండలకేంద్రంలో..



తాళ్లరామడుగు గ్రామంలో..



దుబ్బాక గ్రామంలో..

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	59,700	వెండి (కిలో)	73,800
22 క్యారెట్స్	55,040		

- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	క్యాప్సికం	40	60
బెండకాయ	40	60	గాజరుగడ్డ	15	30
బీరకాయ	40	60	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	25	50	దోసకాయ	10	20
బీర్నీసుకాయ	60	80	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	40	60	గోబిపువ్వు	20	40
పాలకూర	35	50	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	50	70
పుదీనా	20	40			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1- మీటర్-(తెలుగు)-10.20
దసరా-(తెలుగు)-1.10,4.15.7.20,10.25
స్క్రీన్-2- మీటర్-(తెలుగు) -1.35,7.25
ది పోపెస్ ఎకరిస్ట్-(ఇంగ్లీష్)-4.25,10.25
స్క్రీన్-3- రావణాసుర-(తెలుగు)-10.45, 1.40,4.30,7.20,10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1- రావణాసుర -(తెలుగు) -10.00, 1.05,4.10,7.15,10.20
స్క్రీన్-2 - మీటర్-(తెలుగు) -1.25,4.15
దసరా -(తెలుగు)- 7.05,10.20
స్క్రీన్-3- జాక్‌విక్ చాప్టర్-4 (ఇంగ్లీష్)- 12.40
- భోళా-(హిందీ)-2డీ -4.10
-మీటర్-(తెలుగు) -7.20,10.10
స్క్రీన్-4- రావణాసుర -(తెలుగు) -12.00
2డీ-ది సూపర్-ఎం-ఇంగ్లీష్ -3.05,7.45

దేవి	రావణాసుర
నటరాజ్	మీటర్
లలితామహల్	దసరా
విజయ్	బలగం

సంక్షిప్తం

కంటివెలుగు శిబిరం ప్రారంభం



సిరికొండ:మండల కేంద్రంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ యెన్నం రాజారెడ్డి ప్రారంభించారు.ఉపసర్పంచ్ రామకృష్ణ,మెడికల్ ఆఫీసర్ అరవింద్, సీహెచ్‌వో అనంత్‌రావు,వీడీసీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దవాల్గోట్‌లో అంగడి..

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో వారాంతపు అంగడిని గురువారం ప్రారంభించారు. సర్పంచ్ గంగాదాసు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నగరంలో చలివేంద్రం..



ఖలీల్‌వాడి/నిజామాబాద్ సిటీ: నగరంలోని వినాయక్ నగర్‌లో గురువారం శివాజీ మహారాజ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జెడ్పీటీసీ జగన్ ప్రారంభించారు. కార్యక్రమంలో శివాజీ మహారాజ్ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లోకి చొరబడ్డ పాము

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో బొసెట్టి రాంచందర్ అనే వ్యక్తి ఇంట్లోకి గురువారం రాత్రి రక్తపింజర పాము చొరబడింది. దీంతో రాంచందర్ కర్రసాయంతో సుమారు 6 అడుగుల పొడవు గల రక్తపింజర పామును బయటకు తెచ్చి, చంపివేశాడు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ.. గ్రామంలో డ్రెయినేజీలు, ముళ్లపొదలను శుభ్రం చేయపోవడంతోనే విషపురుగులు ఇళ్లల్లోకి వస్తున్నాయని తెలిపారు.

ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) వలంటీర్లు గురువారం ముబారక్ నగర్‌లో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. పరిసరాల పరిశుభ్రతపై డివిజన్ ప్రజలకు అవగాహన కల్పించారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ రవీందర్, ప్రోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు .



బహుమతులు అందిస్తున్న కో-ఆర్డినేటర్ రవీందర్